

13

## బుగ్గగూడెం శివారులో పులి సంచారం


# ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శుక్రవారం | 31 జనవరి 2025 | ■ 13 పేజీలు




9

# నమో నాగోబా

- నేడు దర్బార్ ■ సంప్రదాయం ఉట్టిపడేలా భాన్‌దేవత, పెర్సపేన్ పూజలు ■ జాతరలో మరో ప్రధాన ఘట్టం దర్బార్
- నాగోబా దర్బార్‌కు 78ఏళ్లు ■ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంత్రులు, ప్రజాప్రతినిధుల రాకపై ఉత్కంఠ
- పెద్ద ఎత్తున తరలిరానున్న ఆదివాసీలు ■ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం
- భారీగా పోలీసుల బందోబస్తు ■ నాగోబా దర్శనానికి వేలాదిగా తరలివస్తున్న భక్త జనం

నాగోబా జాతరలో మరో ప్రధాన ఘట్టం గిరిజన దర్బార్ శుక్రవారం ఆవిష్కృతం కానుంది. ఈ నెల 28న నాగోబాకు మహా పూజలతో ప్రారంభమైన నాగోబా జాతరలో దర్బార్ కీలకమైంది. దర్బార్ రోజున తెలంగాణ జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు తరలివస్తారు. దర్బార్‌లో ఆదివాసీలు తమ సమస్యలను ప్రజా ప్రతినిధులకు, అధికారులకువిన్నవిస్తారు. దాంతో ఇక్కడ పాలకులు ఇచ్చే హామీలు నెరవేరుతాయని వారి విశ్వాసం. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నిర్వహిస్తున్న నాగోబా జాతరలో భాగంగా గురువారం నాగోబా ఆలయం వెనుక మెస్రం వంశీయులు పెర్సపేన్, భాన్ దేవతకు ఘనంగా పూజలు నిర్వహించారు. భేటింగ్ అయిన కొత్త కోడళ్లు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నాగోబా జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నాగోబాను దర్శించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజా దర్బార్‌లో పాల్గొనే విషయంలో ఉత్కంఠ నెలకొంది.



13

### ఆదివాసీల ఆత్మబంధువు
## డార్ఫ్ దంపతులు

- ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- కనకరాజు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి
- బాసర సరస్వతీ ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆలయాభివృద్ధి విషయాన్ని సీఎంకు వివరిస్తా

అడవి బిడ్డల జీవన స్థితిగతులు మార్చి, వారి అభివృద్ధికి కృషి చేసిన హైమన్ డార్ఫ్ దంపతులు ఆదివాసీల గుండెల్లో శాశ్వతంగా నిలిచారని జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. హైమన్ డార్ఫ్ దంపతుల విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు బాసర సరస్వతీ ఆలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విషయాన్ని ముఖ్యమంత్రికి వివరిస్తానన్నారు.

### రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో 13
## స్పష్టత ఇవ్వాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో రైతుల్లో ఆందోళన
- బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



### ఉమ్మడి జిల్లాలో కుష్ఠువ్యాధి 3లో
## నిర్మూలనే లక్ష్యం కావాలి

**రోగులను గుర్తించాలి - ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవగాహన**



కుష్ఠువ్యాధి నిర్మూలన లక్ష్యంగా ముందుకు వెళ్లాలని మంచిర్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో కుష్ఠు వ్యాధిపై ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు చేపట్టనున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశం ఏర్పాటు చేశారు. కుష్ఠు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా కావాలన్నారు.

8లో



2లో

## కళా వైభవం.. సాంస్కృతిక సౌరభం

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ■ నాగోబా జాతరలో తొలిసారి..
- వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కళాకారులు ■ హాజరైన మంత్రి, అధికారులు

ఆదివాసీల ఇలవేల్పు కేస్లాపూర్ నాగోబా జాతరకు మూడోరోజూ భక్తజనం పోటెత్తారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చి నాగోబాను దర్శించుకున్నారు. రాత్రి ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కుమ్రంభీం జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామానికి చెందిన కనకరాజు గుస్సాడీ బృందం నృత్య ప్రదర్శన, భద్రాచలం కళాకారుల కొమ్ము నృత్యం, కొలాం గిరిజనులు, ఆంద్ ఆదివాసీ సమాజ్, తోటి సమాజ్, 'ఆశ్రమ' విద్యార్థినుల నాట్య విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



# రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి

## స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

రహదారి ప్రమాదాలు, తలసేమియా, గర్భిణులు, అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టికన్వెన్షన్ హాల్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం- కంటి పరీక్షల శిబిరానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర సమయాలలో రక్తం కావలసిన వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, ఒకరి ప్రాణాలు కాపాడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. 40 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహన తనిఖీలలో డ్రంక్ డ్రైవ్లో దొరికినట్లయితే జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండని వారికి, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎం.వి.ఐ. రంజిత్, ఎఎంవిఐ ఖాసీం, సూర్యతేజ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు చందూరి మహేందర్, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.





## బేటి బచావో బేటి పడావోపై అవగాహన కార్యక్రమాలు



**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్పై అవగాహన కల్పించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బేటి బచావో బేటి పడావో మాసోత్సవాల్లో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. వచ్చేనెల 1వ తేదీ నుంచి, అధికారుల సమన్వయంతో ఈఅవగాహన కార్యక్రమాలను ప్రారంభించబోతున్నట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గోదావరిలో మహిళ మృతదేహం

**ముథోల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన బాసరలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై గణేష్ వివరాల ప్రకారం గోదావరి నది రెండవ ఘాట్ వద్ద గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యమైందని మహిళ వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృతురాలి యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిస్తే బాసర పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



### క్వింటా కందుల ధర రూ.7 వేల 550

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటలను విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. గురువారం పట్టణంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోళు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలి రైతును సత్కరించి తూకం వేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లాడుతూ కందులకు ప్రభుత్వం క్వింటాళులకు రూ.7 వేల 550 ఇస్తుందన్నారు. రైతులు ప్రయివేట్ వ్యాపారులు, దళారులను నమ్మి మోసపోకుండా కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో తమ పంటను అమ్ముకొని మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి, మార్కెటింగ్ ఏడీ గజానంద్, మార్కెట్ కార్యదర్శి మధుకర్, కేంద్రం ఇన్చార్జి పండరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారం పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన



**బెజ్జూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం చిన్న సిద్దాపూర్ శివారులో వెలసిన ఎల్లారం పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన పూర్ణాహుతి మరియు బోనాల పండుగలో పాలుపంచుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, మాజీ సర్పంచ్లు వసీ ఉల్లాఖాన్, గూడ రాకేష్, భిక్షపతి, మెస్రం రాజారాం, జాడి దిగంబర్, కొప్పుల దిలీప్, సామల తిరుపతి, బాలకృష్ణ, నీలేష్, వెంకటేష్, శ్యామ్ సుందర్, సంతోష్, సంజీవ్, గోపాల్, మహేష్, రుషి తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ను కుష్టు రహిత జిల్లాగా మార్చుదాం

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కుష్టు వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్సలకు సులువుగా ఉంటుందని డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన అన్నారు. జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఖుర్షీద్ నగర్ అర్బన్ పీహెచ్సీలో కార్యక్రమం నిర్వహించారు. గాంధీ వర్ధంతిని సందర్భంగా గాంధీ చిత్రపటం, కుష్టువ్యాధి కారక క్రిమిని గుర్తించిన శాస్త్రవేత్త డాక్టర్ హాన్సన్ చిత్రపటానికి పులమాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేశారు. అనంతరం కుష్టు గుర్తింపు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన మాట్లాడుతూ కుష్టు రహిత సమాజం కోసం ఆశా, ఏఎన్ఎంలు కృషి చేయాలన్నారు. సర్వే కోసం ఇంటింటికి వెళ్తున్న క్రమంలో ఒక దాని కోసం కాకుండా అన్ని వ్యాధుల గురించి తెలుసుకోవాలని సూచించారు. గతంలో కేసులు పెరిగిన నేపథ్యంలో ముందస్తుగా కుష్టు గుర్తింపుకు కృషి చేసి త్వరగా నయం చేసేల చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెల 18వ తేది వరకు స్పర్శ్ లెప్రసీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. టీబీ అధికారి సుమలత, ఎయిడ్స్ అండ్ లెప్రసీ ప్రొగామ్ అధికారి గజనంద్, డీఐఓ వైసీ శ్రీనివాస్, వైద్యాధికారి అన్సారీ, డీపీఎంఓలు వామన్ రావు, రమేష్, నిజామో ద్దీన్, సీఓ ప్రశాంత్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**సోన్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలం పాక్పట్ల గ్రామానికి చెందిన సాయన్న, పోశవ్వ అనే వృద్ధులు గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. బాల్కొండ మండలం దూదిగాం గ్రామానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఐబి సమీపంలో వీరు వెళుతున్న ఎక్సెల్ వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో గాయాలపాలైన వృద్ధులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## చెక్ పోస్ట్ వద్ద నుంచి స్థానికేతర వాహనాలకు అనుమతి లేదు

**జన్నారం, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కవ్వాల్ అభయారణ్యంలోనీ ఇంధనపల్లి చెక్ పోస్ట్ వద్ద రాత్రివేళ స్థానికేతర వాహనాలకు అనుమతి లేదని, ఈ విషయాన్ని ప్రజలు, వాహనదారులు గమనించాలని మండలంలోని ఇందన్పల్లి అటవీ రేంజ్ ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అభయారణ్యంలోని ఇంధనపల్లి అటవీ చెక్ పోస్ట్ ను రాత్రి 9 నుండి తెల్లవారు జామున 6 గంటల వరకు మూసి వేయడం జరుగుతుందన్నారు. అయితే స్థానికులకు, వారి వాహనాలకు అనుమతి ఉంటుందని, స్థానికేతర వాహనాలకు అనుమతి లేదన్నారు. స్థానికులు సాధ్యమైనంతవరకు త్వరగా వారి గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయత్నించాలని, ఒకవేళ ఆలస్యమైతే స్థానికులుగా గుర్తించేందుకు ఆధార్ కార్డు లాంటి పత్రాలను చూపించాల్సి ఉంటుందన్నారు. ఎమర్జెన్సీకి సంబంధించి వారు రాకపోకలు సాగించవచ్చన్నారు. ఆర్టీసీ, అంబులెన్స్, తదితర ఎమర్జెన్సీ వాహనాలకు మినహాయింపు ఉంటుందన్నారు. స్థానిక వాహనాలకు సెజ్చార్జి ఉండదన్నారు. అదే సమయంలో రాత్రి 9 నుండి 6 గంటల వరకు స్థానికేతర వాహనాలకు ఎట్టి పరిస్థితులోనూ అనుమతి ఉండదన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా అటవీ నిబంధనలను కఠినంగా అమలు చేయనున్నామని ఆయన వెల్లడించారు.



## క్షుద్రపూజలు చేసిన నిందితుల అరెస్టు

**బెజ్జూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం ఏటిగూడ గ్రామంలో పూడ్చిన శవాన్ని వెలికి తీసి మృత దేహం నుంచి బొక్కలు తీసుకెళ్లిన ఐదుగురు నిందితులను పో లీసులు గురువారం అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. సీఐ ముత్యం రమేష్ కథనం ప్రకారం.. ఇనుగుర్తి రమేష్, కాసరపు పరమేశ్వర్, ఆత్రం శంకర్, గెడం రావుజీ, గొల్లె రాజులు గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు నిర్వహిం చేందుకు గ్రామంలో పూడ్చిన శవాన్ని వెలికి తీసి కట్ చేసి బొక్కల తీసుకున్నారు. మృతుడి భార్య, కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



## ఆసిఫాబాద్ జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు లోని వాసుపూజ కాటన్ జిన్నింగ్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గురువారం మధ్యాహ్నం జిన్నింగ్ మిల్లులో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా చెలరేగి జిన్నింగ్ మిల్లులో నిల్వ ఉన్న పత్తి కుప్పకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించగా మంటను అదుపు చేసేందుకు వారు శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.





## ఉదారత చాటిన భీం సేనా రెడ్డి

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఈనెల 27న అగ్ని ప్రమాదం జరిగిన ఘటనలో ఓ వ్యక్తి ఇల్లు దగ్ధం అయింది. ఈ విషయం తెలుసుకున్న కాలనీకి చెందిన బీజేపీ నాయకులు భీంసేనా రెడ్డి బాధితులు సాయికిరణ్‌కు రూ.10వేల విలువగల నిత్యావసర సరకులను గురువారం అందించి ఉదారత చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోడానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని భీంసేన్ రెడ్డి కోరారు. అంతకుముందు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రవి, విక్రం, జగదీష్, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి హీరో కొత్త స్కూటర్

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

వినియోగదారులకు అందుబాటులో హీరో కొత్త స్కూటర్‌ను తీసుకువచ్చిందని పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని హీరో షోరూంలో డెస్టినీ 125 స్కూటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి స్కూటర్ ఫీచర్‌ను తెలిపారు. వాహనదారులకు సౌకర్యవంతంగా హీరో ఈ తరం యువతను దృష్టిలో ఉంచుకొని కొత్త స్కూటర్ను లాంచ్ చేసిందని, దీన్ని వినియోగించుకోవాలని మౌనిష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ రవీందర్ రెడ్డి, సుశ్రీత్ రెడ్డి, జీఎం భీంసేనా పాల్గొన్నారు.







## స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయం

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

దేశ స్వాతంత్ర్య పోరాటంలో త్యాగధనుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకుంటూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసా మార్గంలో అలుపెరుగని పోరాటం చేసిన మహాత్మాగాంధీ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని, జాతిపితగా గౌరవించుకుంటున్నామన్నారు. మహనీయులు చూపిన మార్గాలను ఆచరిస్తూ దేశాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలను అనుసరిద్దాం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం

**ఇంద్రవెల్లి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

అహింసాయుత మార్గాన్ని అనుసరించి ఆంగ్లేయుల పాలనను అంతమొందించిన స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మా గాంధీ సిద్ధాంతాలను,నేటి యువత అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి జరుపుకున్నారు.ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటం మరవలేనిదని అన్నారు. తెల్లదొరల గడిలను బద్దలు కొట్టడానికి సత్యం, అహింసాయుత మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టడంలో కీలక పాత్ర పోషించారనీ తెలిపారు. నేటి యువత మహాత్ముడి ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి,సెక్రటరీ దేవన్న,పట్టణ అధ్యక్షుడు ఎండి.జహిర్, డైరెక్టర్లు శ్రీకాంత్, ఆచపత్, ప్రకాశ్, మాణిక్ రావు, జంగు,ఆనందరావు,గణేష్,కైలాష్,కాంగ్రెస్ నాయకులు వరుణ్ ఫడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆ భూములు కంపెనీకి చెందినవే




**సారంగాపూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

పెరల్స్ కంపెనీకి చెందిన భూములేనని గురువారం తహశీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం అందజేసి పెరల్స్ కంపని సభ్యులు మాట్లాడారు. గత 30 సంవత్సరాల క్రితం అమ్ముకున్న భూములను మళ్లీ మాకే కావాలనడం హాస్యాస్పదంగా ఉందని పీఏసీఎల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలో 1993- 94 సంవత్సరంలో వంజర, తాండ్ర, కంకట, వైకుంఠాపూర్, చింఛోలి గ్రామాలలో సుమారు 500 ఎకరాల పైబడి వ్యవసాయ భూములను పిజిఎఫ్ పిఎసిఎల్ (పెరల్స్) కంపెనీలు కొనుగోలు చేశాయని అప్పటినుండి కంపెనీ సాగు చేస్తుందని అట్టి భూములను 2016 సంవత్సరంలో గౌరవ లోధా కమిటీ ఆధీనంలో భూములు ఉన్నాయని, సుప్రీం కోర్టు, సిబిఐ, లోధా కమిటీ అబ్జర్వేషన్ లోనే దేశవ్యాప్తంగా వేల ఎకరాల భూములు ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నమన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎల్ ఇన్వెస్టర్ వెల్పర్ అసోసియేషన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సైదులు, కోశాధికారి గుండెబోయిన వెంకటేశ్వర్లు సభ్యులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

### ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు





**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యని భాజపా అభ్యర్థులుగా ప్రకటించిన తర్వాత తొలి సారి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని, ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడైన ఓటరు మరియు ఉపాధ్యాయ ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో పూర్తిగా విఫలమైందని, శాసనమండలిలో ప్రశ్నించే గొంతులకు అవకాశం ఇవ్వాలని తద్వారా సమర్థ వంతమైన ప్రతిపక్షాన్ని నిలబెట్టిన వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, సీనియర్ నాయకులు అరిగెల నాగేశ్వర్ రావు, కొట్నాక విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, కృష్ణకుమారి, సుదర్శన్ గౌడ్ అన్ని మండలాల భాజపా అధ్యక్షులు పాల్గొన్నారు.

# నాగోబాను దర్శించుకున్న వరంగల్ హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్

**ఇంద్రవెల్లి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కేస్లాపూర్ నాగోబా దేవాలయంలో వరంగల్ హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ జి. అనసూయ, ములుగు జిల్లా ఐసిడిఎస్ సిడిపిఓ ధనలక్ష్మితో కలిసి నాగోబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మరియు మెస్రం వంశీయులు జాయింట్ డైరెక్టర్ ను శాలువతో సత్కరించి నాగోబా చిత్రపటాన్ని బహుకరించారు. మెస్రం వంశీయులు సాంప్రదాయ రీతిలో పూర్వకాలం నుండి వస్తున్న ఆచారాల ప్రకారం పుష్యమాసంలో పూజలు నిర్వహించి నాగోబా జాతరను పండుగల నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇలాగే సాంప్రదాయ రీతిలో ఆదివాసీలు తమ ఆచరాన్ని కొనసాగిస్తూ భావితరాలకు అందించే దిశగా కృషి చేయాలన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆమే మొక్కుకున్నారు. ఆమెతో ములుగు జిల్లా వెంకటాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడీపీఓ ధనలక్ష్మి ఉన్నారు.





## జీతాలు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతి

**సారంగాపూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మండలంలో జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు జీతాలు ఇప్పించాలని గురువారం ఎంపీడీవో లక్ష్మీ కాంత రావుకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పథకాలను విజయవంతం చేసేందుకు పండుగలు సెలవులు అనే తేడా లేకుండా రాత్రి పగలు పనిచేశామన్నారు. మా కష్టాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం సకాలంలో వేతనాలు లేక పస్తులున్నామన్నారు. మూడు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని, మా సమస్యను ప్రభుత్వ దుస్థితి తీసుకువెళ్లి జీతాలు ఇప్పించాలని ఎంపీడీవోను కోరమన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా పుట్నాల సాయినాథ్ పటేల్

**ముథోల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**



బాసర మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా పుట్నాల సాయినాథ్ పటేల్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మండల బిజెపి అధ్యక్షుడు సాయినాథ్ పటేల్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే రామారావు పటేల్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, పార్టీ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళి



**బెజ్జూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మాజీ సర్పంచ్లు వసీ ఉల్లాఖాన్, గూడ రాకేష్, భిక్షపతి, మెస్రం రాజారాం, జాడి దిగంబర్, కొప్పుల దిలీప్, సామల తిరుపతి, బాలకృష్ణ, నీలేష్, వెంకటేష్, శ్యామ్ సుందర్, సంతోష్, సంజీవ్, గోపాల్, మహేష్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను గురువారం మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. పట్టణంలోని బస్టాండ్ వెనుక గల సర్వే నెంబర్ 143లో మున్సిపల్ నైట్ షెల్టర్ కోసం కేటా యించిన ప్రభుత్వ భూమిలో నిర్మించిన బేస్ మెంట్, రోడ్డును ఆక్రమిం చి చేపట్టిన షెడ్‌తో పాటు రోడ్డును ఆక్రమించి నిర్మిం చిన షెడ్లను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## గాంధీ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నిరసన



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

దొంగ హామీలతో ప్రజలను కాంగ్రెస్ సర్కార్‌దగా చేస్తోందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆరోపించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ 420 హామీలను అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారం వచ్చి ఏడాది దాటినా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వాపోయారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, బీఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### అధికారులతో సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణ, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులు, గ్రామస్తులతో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకై అధికారులందరితో ఇప్పటికే పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన సంబంధిత అధికారులందరితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించిందన్నారు. సంబంధిత అధికారుల నుంచి వై జంక్షన్ సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరాలను తెలుసుకున్నారు. త్వరితగతిన గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్అండ్‌బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్ టిఓ దుర్గా ప్రసాద్, సోన్ తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇచ్చోడలో బీఆర్ఎస్ నాయకులు నిరసన



**ఇచ్చోడ, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయినా ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెర వేర్చక పోవడం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం అని ఇచ్చోడా మండల బీఆర్ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఘన నివాళి అర్పించి వినతి పత్రం అందజేశారు.

### బోథ్ మండలంలో...

బోథ్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను నెరవేర్చాలని గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు మెమోరాండం అందజేశారు. ముందుగా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చేలాన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేతిలో మోసపోతున్నారని అన్నారు.



### కడెం మండలంలో...

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీవన్ రెడ్డి విమర్శించారు. అందుకు నిరసనగా గురువారం కడెంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా ఇప్పటికీ హామీలు నెరవేర్చలేదని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం 420 ప్రభుత్వం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## 10వ తరగతి వార్షిక పరీక్షలలో
# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

10వ తరగతి వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.సి. కళాశాల, బాలికల వసతి గృహంలో నిర్వహించిన ప్రేరణ – అవగాహన తరగతులకు జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, ఇన్చార్జ్ ఎస్.సి. డి.డి. రవీందర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు వార్షిక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రేరణ – అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలకు 50 రోజుల సమయం మాత్రమే ఉన్నందన, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడం జరిగిందని, రివిజన్, రెమెడియల్ తరగతులు కొనసాగుతున్నాయని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, నూతన మెను ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, అవసరమైన వైద్య సేవలు నిర్వహించి చికిత్స అందించాలని తెలిపారు. విద్యార్థులు




ప్రేరణ - అవగాహన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

**'పది' పరీక్షలకు సిద్ధం చేయాలి...**

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. గురువారం జిల్లా సైన్స్ కేంద్రంలో జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, బెల్లంపల్లి, కాసిపేట మండలాల ప్రభుత్వ, కేజీబీవీ ఎయిడెడ్, టీజీఎంఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 'పది' పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ప్రతీ పాఠశాలలో పదో తరగతి సిలబస్ పూర్తి చేసి రివిజన్ తరగతులు నిర్వహించాలని సూచించారు. ఫిబ్రవరి 17నుంచి విద్యార్థులకు గ్రాండ్డు నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం కంటే ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ దామోదర్రావు, డీసీఈబీ భీంరావు, సెక్టోరల్ అధికారి చౌదరి, డీసీఈబీ సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





## అనాథలైన పిల్లలకు ఉజ్వల
# భవిష్యత్తు కల్పించాలి

**ముథోల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

అనాదలైన ఇద్దరు పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని ముథోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. ముథోల్ మండలంలోని ఆష్టా గ్రామంలో ఈరబాయి అనే వృద్ధురాలు హత్యకు గురి కావడంతో తల్లిలేని తన కొడుకు పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న ఆయన గురువారం గ్రామానికి చేరుకొని గ్రామస్థులతో వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు పిల్లలకు విద్యాబుద్ధులు అందేలా చూడాలని మండల విద్యాధికారిని ఆదేశించారు.

## నిర్మల్ మున్సిపల్ కమిషనర్గా
# జగదీశ్వర్ బాధ్యతల స్వీకరణ



**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పురపాలక సంఘం కమిషనర్ గా జగదీశ్వర్ గౌడ్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల జిల్లా రాయికల్ కమిషనర్గా పని చేస్తున్న ఆయనను నిర్మల్ మున్సిపల్ కమిషనర్గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# హామీల అమలులో విఫలం

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# చిన్న పరిశ్రమలపై దృష్టిసారించాలి : డీఆర్డీవో

**ముథోల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

బైంసా డివిజన్ వ్యాప్తంగా స్వయం సహాయ సంఘాల మహిళలకు చిన్న పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని డీఆర్డీవో విజ యలక్ష్మి సూచించారు. బైంసా మండల సమాఖ్య భవనంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల ఐకేపీ ఏపీఎం, సీసీలతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు మండలాలవారీగా స్త్రనిధి రుణాలు, బ్యాంకు లింకేజీలు, రుణాల రికవరీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రుణాల రికవరీలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. స్వయంసహా య సంఘాల మహిళల వద్దకు వెళ్లి స్థానికంగా వారికి ఉపాధి ఇచ్చే చిన్న పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పించాలన్నారు. రుణాలు ఇప్పించడం, రికవరీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. వచ్చే నెల 15 వరకు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్చి 31లోపు రుణాలు రికవరీ చేయాలని ఆదేశించారు. అన్నిచోట్ల మహిళ శక్తి క్యాంటీన్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీపీఎం సాయిప్రసాద్, సీనిధి ఆర్ఎం సరిత, ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.



# జిల్లాలో కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కుష్టువ్యాధి నిర్మూలన లక్ష్యంగా ముందుకు వెళ్లాలని మంచిర్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో కుష్టువ్యా ధిపై ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టువ్యాధి నిర్మూలనపై చేపట్టే అవగాహన కార్యక్రమాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడు తూ ప్రభుత్వం కుష్టువ్యాధిని నిర్మూలించేందుకు, కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యాన్ని అందించేందుకు కార్యాచరణ రూపొందించిందన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రా లలో వైద్య,



జిల్లా కుష్టువ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్

విద్య, ఐసీడీఎస్ సమన్వయంతో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో కుష్టువ్యాధి రోగులను గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలో ఉండే ఆశలు, వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షకులైన సూపర్ వైజర్లతో కలిసి కుష్టువ్యాధి పైన ప్రతిజ్ఞను చేయించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుష్టువ్యాధి అవగాహనతో పాటు మందులను అందిస్తారన్నారు. కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారిణి ఎస్. అనిత, డీపీఎంఓ రాఘవ య్య, వెంకటేశ్వర్లు, సీహె చీఓ నాందేవ్, పద్మ, పర్యవేక్షకులు ఎన్ హెచ్ ఎం ప్రశాంతి, ప్రిన్సిపాల్ నర్సింగ్ కళాశాల ట్యూటర్స్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎంఈ కలిసిన ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర డీఎం ఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నరేంద్ర కుమార్ ను ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ గురువా రం మర్యాదపూర్వకంగా కలిశారు. హై దరాబాదులోని ఆయన చాంబర్లో కలిసి న డైరెక్టర్ డీఎంఈను శాలువాతో సత్క రించి, పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డీఎమ్ఎస్ఈ రిమ్స్ డైరెక్టర్ తో పలు అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. రిమ్స్ ఆస్పత్రితో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎలాంటి వైద్యపరమైన సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. వైద్యుల కొరత లేకుండా చూడాలని, అందుకు ఏవైనా సమస్యలు ఉంటే, ఆసుపత్రుల్లో అవసరమై న సౌకర్యాల కోసం వెంటనే తనకు తెలియజేయాలని, అన్ని వర్గాల ప్రజ లకు రిమ్స్ సూ పర్ స్పెషాలిటీ, రిమ్స్ ఆస్పత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు.

## ఖానాపూర్ తహసీల్దార్గా
# బాధ్యతలు చేపట్టిన సుజాతారెడ్డి




**ఖానాపూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండల తహశీల్దార్గా సుజాతారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఖానాపూర్ మండల తహశీల్దార్గా విధులు నిర్వహించిన ఎం. శివ రాజ్ నిర్మల్కు బదిలీపై వెళ్లారు. కడెం నుంచి సుజాతా రెడ్డి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సుజాతా రెడ్డికి సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా
# కాల్వ నరేష్ నియామకం

**సారంగాపూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీజేపీ అధ్యక్షుడిగా మలక్ చించోలి గ్రామానికి చెందిన కాల్వ నరేష్ ను ఎంపిక చేసినట్లు జిల్లా నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి జిల్లా నాయకత్వానికి మండల అధ్యక్షుడుగా ఎంపికైన కాల్వ నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## కుష్ఠు రహిత జిల్లాగా మారుద్దాం

### డీఎంహెచో డాక్టర్ రాజేందర్

**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అందరూ అంకితభావంతో పనిచేసి నిర్మల్‌ను కుష్ఠు రహిత జిల్లాగా మారుద్దామని డీఎంహెచ్ వో డాక్టర్ రాజేందర్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, మెడికల్ కళాశాలలో లెప్రసీ స్పర్శ అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచో మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిని మొదటి దశలో గుర్తించి చికిత్స అందిస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. వైకల్యం రాకుండా కాపాడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రొఫెసర్లు, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి రవీందర్, డిప్యూటీ పీఎంవో రాజేశ్వర్ పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం నాయకులతో సమావేశం



**మందమర్రి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మందమర్రి జిఎం కార్యాలయంలో గురువారం గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో మూడవ స్ట్రక్చర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జిఎం దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిఎం మాట్లాడారు. ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

## ఇటిక్యాలలో ఎనిమిది కుటుంబాల కుల బహిష్కరణ



**ఇటిక్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మనిషి ఆధునిక ప్రపంచం వైపు ప్రయాణిస్తున్నా ఆచార వ్యవహారాలు కాలం చెల్లిన కట్టుబాట్లను మాత్రం వదలడం లేదు. దహేగాం మండలం ఇట్యాలలో గత పదేళ్లుగా 8 కుటుంబాలు కుల సంఘ బహిష్కరణకు గురయ్యాయి. ఇద్దరు యువకుల మధ్య చెలరేగిన గొడవలో పెద్ద మనుషులు ఒక కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశారు. ఇలా ఎనిమిది కుడుంబాలు కుల బహీష్కరణకు గురి కాగా, తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను గురువారం మున్సిపాలిటీ అధికారులు తొలగించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ వెనుక గల సర్వే నెంబర్ 143లో మున్సిపల్ నైట్ షెల్టర్ కోసం కేటా యించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన బేస్ మెంట్, రోడ్డును ఆక్రమించి చేపట్టిన షెడ్‌తో పాటు నిర్మించిన షెడ్లను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ అంజయ్య తెలిపారు.

# బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే మండలిలో రాజీలేని పోరాటం




### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్
### పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే శాసన మండలిలో రాజీలేని పోరాటం చేస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన ఎ మ్మెల్యే పాయల్ శంకర్, అభ్యర్థులు అంజిరెడ్డి, కొమరయ్యతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్సీలుగా గెలిచిన వారంతా అధికార పక్షం వహిస్తూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు విస్మరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థులు ఉపాధ్యాయ, విద్యారంగాలపై ఎంతో పట్టు కలిగి ఉన్నారని తెలిపారు. మిగతా పార్టీలతో పోలిస్తే తమ పార్టీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారం విషయంలో ముందుందని పేర్కొన్నారు. పాలక పక్షానికి ధీటుగా పట్టభద్రులు, ఉ పాధ్యాయులకు అన్యాయం జరగకుండా తమ అభ్యర్థులు మండలిలో ప్రశ్నిస్తారని తెలిపారు. మెరుగైన సమాజం విద్యతోనే సాధ్యమని, విద్యారంగానికి సంబంధించిన సమస్యలు పరిష్కారమైతేనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లను పలు పార్టీలు ఎన్నికల సమయంలో వాడుకుని ఆ తర్వాత వదిలేస్తున్నాయని దుయ్యబట్టారు. తమ అభ్యర్థులను గెలిపిస్తే శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకలకు అవకాశం కల్పించిన వారవుతారని తెలిపారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పరిపాలనలో ఎమ్మెల్సీలు గళమెత్తడమే మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికే అండగా నిలిచేలా వారి వ్యవహారం ఉందని మండిపడ్డారు. తమ అభ్యర్థులను గెలిపిస్తే మండలిలో ప్రతీ అన్యాయంపై ప్రశ్ని స్తారని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయకులు లాల మున్న, దారట్ల జీవన్, రత్నాకర్ రెడ్డి, విజయ్, మయూర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి



**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మి డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. డీఎంహెచ్ వో డాక్టర్ రాజేందర్కు వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్య రక్షణ అనేది ప్రభుత్వాల నైతిక బాధ్యత అన్నారు. టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి కట్ల రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు వత్తాసు పలుకుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల మీద చర్యలు తీసుకుని వాటిని సరైన పద్ధతిలో పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు లక్ష్మి, విజయ, గంగామని, కవిత, కమల, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు బక్కన్న, నాయకులు గంగన్న, సాయన్న పాల్గొన్నారు.

# కంటి పరీక్షలు చేయించుకోవాలి



**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

నలభై ఏళ్లు దాటి వారంతా కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీ కన్వెన్షన్ హాల్లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రక్తదానం, కంటే పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. 53 మంది రక్తదానం చేయగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డి, ఎంవీఐ రంజిత్, ఏఎంవీఐ ఖాసీం, సూర్యతేజ పాల్గొన్నారు.



## అడవిపందిని హతమార్చిన ముగ్గురిపై కేసు నమోదు

**వేమనపల్లి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

విద్యుత్ తీగలు అమర్చి అడవిపందిని హతమార్చిన ముగ్గురిపై గురువారం కేసు నమోదు చేసినట్లు నీల్వాయి ఎఫ్ఆర్ఓ అప్పలకొండ తెలిపారు. నీల్వాయి గ్రామానికి చెందిన నరివెల్లి మల్లయ్య, మంత్రి రాజన్న, నికాడి నగేష్ గ్రామ శివారులో ఉన్న పొలాన్ని కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేశారు. అటవీ ప్రాంతాన్ని ఆనుకుని పొలం ఉండడంతో అందులోనే 11 కేవీ విద్యుత్ వైర్కు ఉచ్చు అమర్చారు. రాత్రి సమయంలో అడవిపంది పడడంతో ముక్కలుగా కోసి విక్రయించే క్రమంలో తమకు అందిన సమాచారం మేరకు డెప్యూటీ రేంజ్ అధికారి ప్రమోద్ కుమార్, ఎఫ్ఆర్ఓ మహిపాల్ ఘటన స్థలానికి వెళ్లారు. అడవి పంది మాంసంతో పాటు ఉచ్చుకు ఉపయోగించిన విద్యుత్ వైర్లు, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

## నేడు 'రాంజీ గోండు' కవి సమ్మేళనం

**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఇప్పటికీ చరిత్ర పుటలకు ఎక్కని రాంజీ గోండు సహా వెయ్యిమంది అమరవీరుల(వెయ్యి ఉరుల మర్రి) చరిత్రను విశ్వవ్యాప్తం చేయాలన్న లక్ష్యంతో శుక్రవారం జిల్లాకేంద్రంలో 'కవి సమ్మేళనం' నిర్వహిస్తున్నట్లు రాంజీగోండు స్మారక సమితి నిర్వాహకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక పెన్షనర్స్ భవనంలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. రాంజీగోండు సహా వెయ్యిమంది అమరుల ప్రాణత్యాగాలు, ఆనాటి చరిత్రపై కవులు, రచయితలు, ఔత్సాహిక చరిత్రకారులు తమ రచనలను కార్యక్రమంలో కవితాగానం, విశ్లేషణ ఉంటుందని వివరించారు. జిల్లా విశిష్టతలో రాంజీగోండు ప్రస్థానం, వేయి ఉరులమర్రి చారిత్రక నేపథ్యంపై ఆసక్తి ఉన్నవారంతా కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం : ఎంపీ నగేశ్

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశానికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య విజయం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు అరిగెల నాగేశ్వర్రావు, మల్లికార్జున్, ఖాండ్రె విశాల్, విజయ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**రెబ్బెన, జనవరి 30 (ప్రభాత సమాచారం)**



మండలంలోని గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వర స్వా మి ఆలయం వద్ద ఫిబ్రవరి 11 నుంచి 13 వరకు నిర్వహించే జాతరలో ట్రాఫిక్ ఇబ్బం దులు తలెత్త కుండా చర్యలు చేపట్టాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. గురువారం ఆలయాన్ని సందర్శించి రోడ్డు మార్గాలను పరిశీలించారు. జాతరకు ఎంతమంది భక్తులు తరలివచ్చే అవ కాశం ఉందని స్థానిక నాయ కులు, ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. ఆల యానికి చేరుకునేందుకు అందుబా టులో ఉన్న రోడ్డు మార్గాలపై ఆరా తీశారు. గతం లో తలెత్తిన సమస్యలు, ప్రసుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. రెబ్బెన మండల కేంద్రం నుంచి ఆలయానికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపుల గుంతలు లేకుండా మట్టితో పూడ్చాలన్నారు. ఎక్కడా వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లావుడ్య రమేశ్, ఆలయ చైర్మన్ జయరాం, సీఐ స్వామి, ఎస్సై చంద్రశేఖర్, నాయకులు తులసీరాం, సంతోష్ పాల్గొన్నారు.

# మండలానికో 'మోడల్' గృహం

## మండల కేంద్రాల్లో నిర్మాణాలకు శ్రీకారం

**సిర్పూర్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 335 గ్రామ పంచాయితీలతో పాటు ఆసి ఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల్లో లబ్ధిదారులను ఎంపిక కోసం నాలుగు రోజులపాటు అధికారులు వార్డు, గ్రామ సభ లు నిర్వహించారు. ఇప్పటికే మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి జనవరి 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అర్హుల ప్రక్రియ తుదిదశకు చేరుకుంటున్న నేపథ్యంలో లబ్ధిదారులకు గృహ నిర్మాణంపై అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ గృహాలు నిర్మించను న్నారు. మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాల యాల ఆవరణ, ప్రభుత్వ భూముల్లో రూ.5లక్షల నిధులతో గృహనిర్మాణ శాఖ, ఇంజినీరింగ్ అధికారులు పనులు చేపట్ట నున్నారు. ఇప్పటికే జిల్లాలోని కౌటాల, సిర్పూర్(టి) మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, వాంకిడి మండల కేంద్రంలో ఇతర ప్రజాప్రతినిధులు, మోడల్ గృహ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.



# భక్తిశ్రద్ధలతో గంగాపూర్ శ్రీబాలాజీ గిరి ప్రదక్షిణ



**రెబ్బెన, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ప్రసిద్ధ గంగాపూర్ శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో చేపట్టారు. చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకుడు ఆత్మారాం మహరాజ్ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రెండో తిరుపతిగా పేరుగాంచిన గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఎంతో మహిమ గల దైవమన్నారు. ఘనమైన చరిత్ర ఉందని, ఆలయ విశిష్టతను భక్తులకు తెలియజేయాలనే సంకల్పంతో గిరి ప్రదక్షిణ చేపట్టినట్లు వివరించారు. ప్రతినెలా శ్రావణా నక్షత్రం రోజు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలి పారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడం సంతోషకరమన్నారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పందిర్ల వినోద, ఆలయ అర్చకులు గణేష్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు పందిర్ల మధునయ్య, రాఘ వేంద్రశర్మ, శంకర్, శ్రీని వాస్రావు, సంతోష్ రావు, రాజమౌళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రి తనిఖీ

**బెల్లంపల్లి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కోటేశ్వర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల ను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా అడిగి తెలు సుకున్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, ఆరోగ్యశ్రీ, పేషంట్ కేర్ వంటి సౌక ర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ పీవీవీఎస్ఎన్ మూర్తి, ఆర్ఎంవో శీల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో లోవోల్టేజీ స మస్యలు రా కుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నిరకాల పరికరాలు సకాలంలో సరఫరా చేస్తామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**సబ్‌స్టేషన్ పనుల పరిశీలన**

రవీంద్రనగర్ -2 సమీపంలో నిర్మాణంలో ఉన్న 132/33 కేవీ సబ్‌స్టేషన్ పనులను టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణ స్థలంలో మొక్కలునాటారు. ఆపరే షన్ సీఈ అశోక్, టెక్నికల్ డీఈ సంపత్రెడ్డి, ఎస్ఈ వీరేశం, డీఈలు నాగరాజు, జీవరత్నం, వెంకటేశ్వర్రావు, ఈఈ విజయ్ ప్రతాప్, ఏడీఈలున్నారు.




# బ్యాంకులు, ఏటీఎంల భద్రతా ప్రమాణాలు పాటించాలి

## ప్రతీ ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి - రామగుండం సీపీ శ్రీనివాస్






**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

బ్యాంకు అధికారులు సిబ్బంది, పోలీస్ అధికా రులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండం పోలీస్ కమీ షనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన పోలీసు కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఏసీపీలు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పా టు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన బ్యాంకు, ఏటీఎంకు సంబంధించిన నేరాల గురించి, భవి ష్యతులో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసు కోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రామగుండం పోలీస్ కమీ షనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకు లు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెం టర్స్‌లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్ర తా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమా ణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటి ఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి గారు ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌ల తో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. సెక్యూరిటీని నియ మించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌ను ఏర్పాటు చేయాలన్నా రు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూ రిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తి గత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫొటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూ చించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరా లలో నిందితులు సీసీటీవీలపై స్ప్రే చేసి సిసిటి విలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడు తారని, అదేవిధంగా డీవీఆర్‌లను దొంగిలించి ధ్వంసం చేస్తారని, అవి కనిపించేలాగా కాకుం డా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలన్నారు. అటె న్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లో భాగమైన నిజమైన కస్ట మర్‌లు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించ డానికి, ఆయుదాలు ఉపయోగంపై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల మరియు బయట పరిసరాల ను, వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారులను కూ డా ఆదేశించారు. ఏటీఎంలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల నుండి బంగా రం, డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాల్నారు. సమావేశంలో అడి షనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీ పీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొన్నారు.













# నమో.. నాగోబా

ఆదివాసీల ఇలవేల్పు కేస్లాపూర్ నాగోబా జాతరకు మూడోరోజూ భక్తజనం పోటెత్తారు. గురువారం మెస్రం వంశీయులు పెర్సపేన్, భాన్ దేవతలకు సంప్రదాయ పూజలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచీ భక్తులు భారీగా తరలివచ్చి నాగోబాను దర్శించుకున్నారు. రాత్రి ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామానికి చెందిన కనకరాజు గుస్సాడీ బృందం నృత్య ప్రదర్శన, భద్రాచలం కళాకారుల కొమ్ము నృత్యం, కొలాం గిరిజనులు, ఆంద్ ఆదివాసీ సమాజ్, తోటి సమాజ్, 'ఆశ్రమ' విద్యార్థినుల నాట్య విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం హాజరయ్యారు. జాతర ఆవరణలో వెలిసిన దుకాణాల వద్ద భక్తుల సందడి కనిపించింది.
















# నేడు దర్బార్

- సంప్రదాయం ఉట్టిపడేలా భాన్‌దేవత, పెర్సపేన్ పూజలు
- జాతరలో మరో ప్రధాన ఘట్టం దర్బార్
- పెద్ద ఎత్తున తరలిరానున్న ఆదివాసీలు
- భారీగా పోలీసుల బందోబస్తు

**ఇంద్రవెల్లి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

నాగోబా జాతరలో మరో ప్రధాన ఘట్టం గిరిజన దర్బార్ శుక్రవారం ఆవిష్కృతం కానుంది. ఈ నెల 28న నాగోబాకు మహా పూజలతో ప్రారంభమైన నాగోబా జాతరలో దర్బార్ కీలకమైంది. దర్బార్ రోజున తెలంగాణ జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు తరలివస్తారు. దర్బార్లో ఆదివాసీలు తమ సమస్యలను ప్రజా ప్రతినిధులకు, ఆఫీసర్లకు విన్నవిస్తారు. దాంతో ఇక్కడ పాలకులు ఇచ్చే హామీలు నెరవేరుతాయని వారి విశ్వాసం. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో నిర్వహిస్తున్న నాగోబా జాతరలో భాగంగా గురువారం నాగోబా టెంపుల్ వెనుక మెస్రం వంశీయులు పెర్స పేన్, భాన్ దేవతకు ఘనంగా పూజలు నిర్వహించారు. భేటింగ్ అయిన కొత్త కోడళ్లు టెంపుల్‌కు చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. నాగోబా జాతరకు పెద్ద సంఖ్యలో భ క్తులు భారీగా తరలివస్తున్నారు.

**పెర్సపెన్‌కు పూజలు...**

గోవడ్‌లో బస చేస్తున్న మెస్రం వంశస్తులు గురువారం నాగోబా టెంపుల్ వెనుక భాగంలో పెర్సపెన్ దేవుడికి పూజలు చేశారు. ఇంటి నుండి తీసుకొచ్చిన నైవేద్యాలను జమ చేశారు. పవిత్రగంగా జలంతో శుద్ధి చేసిన తర్వాత పెర్సపెన్ దేవుడు పూజలకు మెస్రం వంశీయులు పూనుకున్నారు.

**భాన్ దేవతకు వంశ కోడళ్ల పూజలు...**

నాగోబా సన్నిధిలోకి చేరుకున్న మెస్రం వంశంలో అడుగిడిన కొత్త కోడళ్లు సంప్రదాయం ప్రకారం భాన్ దేవత వద్దకు ప్రధాన కితకు చెందిన వారు డోలు, పిప్రి, కాలికోమ్‌లతో వచ్చారు. అక్కడ బస చేసిన అనంతరం వంశ కొత్త కోడళ్లు నెత్తిపై కుండలతో శోభా యాత్రగా మర్రిచెట్టు వద్ద ఉన్న పవిత్ర బావి (కోనేరు)కు చేరుకు న్నారు. ఆ కుండలలో నీటి తో భాన్ దేవత వద్దకు చేరుకున్నారు. ఆ పవిత్రజలం, మట్టి కలయికతో భాన్ దేవత విగ్రహంను తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

**నేతల రాకపై ఉత్కంఠ...**

కేస్లాపూర్‌లోని నాగోబా టెంపుల్ సమీపంలో ఉన్న దర్బార్ ప్రాంగణాన్ని అధికారులు సిద్ధం చేశారు. గిరిజన దర్బార్లో పాల్గొనేందుకు ఎండోమెంట్ మినిస్టర్ కొండా సురేఖతో పాటుగా పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మినిస్టర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి సీతక్క తో పాటుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనే విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొననున్నారు. దర్బార్‌కు వచ్చే ఆదివాసీలు సమస్యలపై అందించే అర్జీలను నమోదు చేసేం దుకు చర్యలు తీసుకుంటున్నారు. దర్బార్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సబ్ కలెక్టర్ యువరాజ్, ఎస్పీ గౌస్ ఆలం పర్యవేక్షించారు. మెస్రం వంశీయులతో మాట్లాడారు.

**భారీ బందోబస్తు...**

ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో కొనసాగుతున్న నాగోబా జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. శుక్రవారం దర్బార్ నిర్వహిస్తున్నందున ఎలాంటి సంఘటనలు చోటు చేసుకో కుండా సుమారుగా ఆరు వందల మంది పోలీసులను బందోబస్తుగా నియమించారు. దర్బార్ నేపథ్యంలో బందోబస్తుపై పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. శుక్రవారం దర్బార్ నిర్వహిస్తున్నందున ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు సమస్యలపై విన్నవించేందుకు దర్బార్‌కు రానున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సెలువు దినంగా ప్రకటించారు.

**హైమన్ డార్ఫ్ ఆలోచన ఆచరణలో...**

నాగోబా జాతర సందర్భంగా ఈ సారి నాగోబా సన్నిధిలో నిర్వహించే దర్బార్‌కు 78 ఎళ్లు. 1940లో ఆదివాసీ అమ రవీరుడు కుమురం భీం జోడేఘాట్‌లో నిజాం సైనికుల తూటాలకు బలయ్యాడు. అనంతరం గిరిజనుల్లో చెలరేగిన అసంతృప్తిని తెలుసుకునేందుకు వారి జీవన విధానంపై అధ్యయనం చేయాలని నిజాం సర్కార్ ఇంగ్లాండ్?కు చెంది న మానవ పరిణామ శాస్త్రవేత్త హైమన్ డార్ఫును 1943 జిల్లాకు పంపించింది. హైమన్ డార్ఫ్ జిల్లాలోని ఆదివాసీ గూడాల్లో తిరుగుతూ వారి జీవన విధానంపై అధ్యయనం చేస్తూ కేస్లాపూర్లోని నాగోబా జాతరకు వచ్చాడు. ఈ జాతరకు జిల్లాలోని ఆదివాసీలే కాకుండా పక్క జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా ఆదివాసీలు ఎండ్లబండ్లపై తరలిరావడం ఆయన దృష్టిలో పడింది. జాతర నిర్వహణ ఉన్న రోజుల్లో ఒకరినొకరు వారి వారి కష్టాలు పంచుకోవడం హైమన్ డార్ఫ్ దృష్టిలో పడింది. జాతరకు వచ్చే ఆదివాసీలందరూ చర్చించుకునేలా ఒక వేదిక ఏర్పాటు చేస్తే బాగుంటుందని డార్ఫ్ నిజాం సర్కార్‌ను ప్రతిపాదించారు. దానికి నిజాం సర్కార్ ఒప్పుకోవడంతో పాటుగా ఆదివాసీలు ఒప్పుకోవడంతో 1946 నుండి నాగోబా సన్నిధిలో గిరిజన దర్బార్ ప్రారంభమైంది. అప్పటి నుండి నాగోబా జాతరలో దర్బార్ నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ప్రారంభమైన దర్బార్ ఈ ఏడాది 78 వసంతాలు పూర్తి చేసుకుని 79లోకి అడుగిడనుంది.

**మొదటిసారి కళ ప్రదర్శన..**

కేస్లాపూర్‌లోని నాగోబా జాతరలో దర్బార్ రోజున కళ ప్రదర్శన సర్వ సాధారణమే. కానీ ఈ సంవత్సరం ప్రభుత్వం నాగోబా జాతర దర్బార్ కంటే ముందు గురువారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం మొదటి సారిహైదారాబాద్ టీం కళాకారులతో పాటుగా జిల్లా స్థాయి కళాకారులు పలు గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం, డ్యాన్స్ లు చేయడం అందరి చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.













# ‘అమ్మ ఆదర్శ’ పనులు పూర్తిచేయాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పథకంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాలు, జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చేపట్టిన తాగునీరు, మూత్రశాలలు, బాలికల మూత్రశాలలు, విద్యుదీకరణ, గదులు, ఇతర మరమ్మత్తుల పురోగతిపై మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పూర్తి సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో చేపట్టిన 4 కాంపోనెంట్ పనులు ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో తాగునీరు, మూత్రశాలల నిర్మాణం, విద్యుదీకరణ, గదుల మరమ్మత్తు పనులను 100 శాతం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పూర్తి అయిన పనుల మేరకు మాత్రమే ఎంబిలో రికార్డులు పూర్తి చేసి బిల్లుల కొరకు సమర్పించాలని తెలిపారు. ప్రతి పనికి ఫోటో, క్వాలిటీ కంట్రోల్ రిపోర్టు, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారి సంతకం చేసిన ధ్రువపత్రాన్ని జతపరిచి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ప్రతి మండల కేంద్రంలో మార్కెట్ ప్రాంతాలు, బస్సు స్టాపులు, జన సమూహం అధికంగా ఉండే ప్రాంతాలలో అనువైన స్థలాలను ఎంపిక చేసి కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని తెలిపారు. వివిధ పనులనిమిత్తం మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మూత్రశాలలు ఉపయోగపడతాయని, పనులు దళిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే వేద సవికాలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రజలందరికీ సరఫరా చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. తాగునీటికి ఇబ్బంది ఉన్న గ్రామాలు, నివాస ప్రాంతాలను గుర్తించి నివేదిక అందించాలని, నూతన బోరు బావులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీటి వనరులను గుర్తించి పూర్తి వివరాలతో జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం క్రింద వేసవికాలంలో ప్రతి గ్రామానికి త్రాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, పంచాయితీ ఇంజనీరింగ్ ఈ.ఈ. ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు.

### మండలాని ఒక మినీ
# స్టేడియం నిర్మాణం
## చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్వెంకటస్వామి



**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ నియోజకవర్గంలో ప్రతీ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. భీమారం మండల కేంద్రంలోని 138 సర్వేనంబరులో మినీ స్టేడియం కోసం కేటాయించిన ఐదెకరాల స్థలాన్ని గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా.. క్రీడల్లో చురుగ్గా పాల్గొనేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొడేటి రవి, మండల నాయకులు కొత్త సత్తిరెడ్డి, బుక్యా లక్ష్మణ్, ఉస్కమల్ల పున్నం చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి...**
అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహాత్మాగాంధీని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వివేక్వెంకటస్వామి అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకల్లో ఆయనతోపాటు టీపీసీసీ కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, పల్లె రాజు, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, గోపతి రాజయ్య, మహంకాళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వందశాతం పన్నులు వసూలు చేయాలి

## మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్



**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపాలిటీలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వరంగల్ రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ప్రతీ డిపార్ట్మెంట్లోని రికార్డులను పరిశీ లించారు. పన్నుల వసూలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ అధికారులతో సమావేశం నిర్వహించారు. అధికా రులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ.. ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. మార్చి 31 లోపు వంద శాతం పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఈ హరిభువన్, ఆర్వో అనూప్, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవీదాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సినీఫక్కీలో రూ.5లక్షలు చోరీ

**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
సినీఫక్కీలో రూ.5లక్షలు చోరీ చేసిన ఘటన గురువారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మణచాంద మండలం వడ్యాల్ గ్రామానికి చెందిన సిరిగే నరేష్ ఓ ఆలయంలో పూజారిగా పనిచేస్తున్నాడు. తన అల్లుడైన కళ్యాణ్కు డబ్బులు అవసరం ఉండడంతో జిల్లా కేంద్రంలోని మయూరి హోటల్ వద్ద గల యూనియన్ బ్యాంకుకు వచ్చారు. ఖాతాలోంచి రూ.5 లక్షలు డ్రా చేశారు. నరేష్ అల్లుడు కళ్యాణ్ కవర్తో సహా నగదును ద్విచక్రవాహనం సైడ్బాక్సులో పెట్టాడు. ఫోన్ మాట్లాడుకుంటూ సమీపంలోని మయూరి హోటల్కు వెళ్లాడు. కళ్యాణకు కూడా అదే సమయంలో ఫోన్ రావడంతో మాట్లాడుకుంటూ ముందు కెళ్లాడు. ఇద్దరూ బైక్ వద్దకు వచ్చి స్టార్ట్ చేసే ముందు సైడ్



బాక్సులో చూసుకోగా కవర్ కనిపించలేదు. వెంటనే చుట్టుపక్కల వెతికినా ఎవరూ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి సైడ్ బాక్సులో గల కవర్ తీసుకెళ్లినట్టు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఆ కవర్లో తన చెట్బుక్ కూడా ఉందని బాధితుడు తెలిపాడు.



### ఆశ్రమ పాఠశాలలో పరిస్థితులు
# మెరుగుపడకుంటే చర్యలు

**కాసిపేట, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితులు మెరుగు పడకుంటే చర్యలు తప్ప వని గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని మల్కేపల్లి, రేగులగూడ గిరిజన ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేశారు. రేగులగూడలో బాత్ రూంలకు డోర్లు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డెన్లు అందుబాటులో లేకపో డంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రేగులగూడ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేయగా విద్యార్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట శ్రీను, వెంకటేష్, శంకర్, తిరుపతి ఉన్నారు.

# గంజాయి స్వాధీనం

**నేరడిగొండ, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ చౌరస్తాలో గురువారం మధ్యాహ్నం గంజాయి పట్టుకున్నట్లు ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్సన్ తెలిపారు. తమకు అందిన పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లింగట్ల గ్రామానికి చెందిన రంజిత్ సింగ్, బరదవత్ గవాస్కర్ బైక్‌పై గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. 1.3 కిలోల గంజాయి, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

# 3న లక్ష డప్పులు, వేల గొంతుకల సభ

**చెన్నూరు, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వేల గొంతుకల మహా సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా 3న చెన్నూర్‌లో వెయ్యి డప్పులు, వంద గొంతుకలతో బహిరంగసభ నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీశ్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు మంద కృష్ణ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు కలగూర రాజ్కుమార్, బహుజన సోషలిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కల్వల శరత్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఒత్తిడికి గురిచేయొద్దు

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**
పరీక్షల సమయంలో పదో తరగతి విద్యార్థులను ఒత్తిడికి గురి చేయొద్దని జిల్లా విద్యాధికారి ప్రణిత సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ఉపాధ్యాయులకు రెండురోజుల జిల్లా స్థాయి కెరీర్ కౌన్సెలింగ్, గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం డైట్ వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించడానికి, ఆత్మస్థైర్యం నింపడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ఆర్పీలు ఏలియా, ప్రమోద కుమార్ పాల్గొన్నారు.

**ఉత్తమ ఫలితాలు సాధించాలి...**
పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో ప్రణిత సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల-2ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత గురించి ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా బోధించాలని సూచించారు.




ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ తదితరులున్నారు.



## అలాంటి పోస్టులు పెట్టడంతో హీరోయిన్‌కు బిగ్ షాకిచ్చిన ట్విట్టర్..

### ఆమె రియాక్షన్ ఏంటంటే?

బాలీవుడ్ బ్యూటీ స్వర భాస్కర్ 'మధోలాల్ కీప్' సినిమా ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. అంతేకాకుండా ఈ అమ్మడు పలు అవార్డ్సను కూడా సొంతం చేసుకుని ఫుల్ పాపులారిటీ తెచ్చుకుంది. పలు చిత్రాల్లో హీరోయిన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి ప్రేక్షకులను అలరించింది. ఇక 2021లో 'షీర్ క్వీన్' తర్వాత ఇండస్ట్రీకి దూరంఅయింది. ఈక్రమంలోనే స్వర పొలిటికల్ లీడర్ సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు ఫహద్ అహ్మద్‌ను ప్రేమించింది. ఇక వీరిద్దరు పెద్దలను ఒప్పించి 2023లో సీక్రెట్‌గా పెళ్లి చేసుకుని అందరిని షాక్‌కు గురి చేశారు. అధికారికంగా మాత్రం ఫిబ్రవరి 16న ప్రకటించడంతో అంతా శుభాకాంక్షలు తెలిపారు. వీరికి ఓ కూతురు పుట్టింది. తాజాగా, స్వర భాస్కర్‌కు ట్విట్టర్ షాకిచ్చింది. తన అకౌంట్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. దానికి కారణం ఆమె కాపీ రైట్ ఉల్లంఘనలకు పాల్పడ్డారని తెలిపింది. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ స్వర తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ షాకింగ్ పోస్ట్ పెట్టింది. "నేను చేసిన రెండు ఫొటోలు కాపీ రైట్ ఉల్లంఘించినట్లుగా గుర్తించి నా ట్విట్టర్ అకౌంట్‌ను సస్పెండ్ చేశారు. కానీ నేను మాత్రం ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదు. అయితే నేను పెట్టిన పోస్టులు ఏంటంటే.. ఒకటి హిందీ దేవనాగరి లిపిలో గాంధీ హమ్ శర్మిందా హై తేరే ఖాతిల్ జిందగీ హై అనే నినాదం ఉన్న ఫొటో పెట్టాను. అలాగే నా కూతురు జాతీయ జెండా పట్టుకుని ఉండగా.. ఆమె మొహాన్ని కనిపించకుండా హ్యాపీ రిపబ్లిక్ డే ఇండియా అని పోస్ట్ చేశా.నా స్వంత బిడ్డ చిత్రం.ఇది కాపీరైట్ ఉల్లంఘన ఎలా అవుతుంది? నా పిల్లల పోలికపై కాపీరైట్ ఎవరికి ఉంది. ఈ రెండు పోస్టుల వల్ల నా అకౌంట్‌ను శాశ్వతంగా సస్పెండ్ చేశారు. ఇలాంటి నిర్ణయాలునాకు హాస్యాస్పదంగా ఉన్నాయి. మీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని ఆశిస్తున్నాను' అని రాసు కొచ్చింది. ప్రస్తుతం స్వర పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అది చూసిన నెటిజన్లు స్ట్రాంగ్ గా ఉండమని సలహాఇస్తున్నారు కొందరు మాత్రం అన్నింటిలో బ్లాక్ చేస్తారు జాగ్రత్త అని.



## జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని చూస్తుంది. మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్న సామ్ ఇప్పుడు వరుసగా సినిమాలు కమిట్ అవుతుంది. సమంతకు తెలుగు, తమిళ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఈ ముద్దుగుమ్మ చివరిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాలో నటించింది.ఈ చిత్రంలో నటుడు విజయ్ దేవరకొండకు జోడీగా నటించింది ఈ అమ్మడు.. ఈ చిత్రం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ వంటి భాషల్లో కూడా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత నటి సమంత అనారోగ్య సమస్యలతో సినిమాల్లో సినిమాలకు దూరం అయ్యింది. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది.ఇక బ్రేక్ తీసుకున్న తర్వాత సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. రకరకాల ఫోటోలు, వీడియోలతో పాటు మోటివేషనల్ కొటేషన్స్ కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు సామ్ తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. ఇటీవలే రెండు మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే సమంత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు , మోటివేషనల్ కొటేషన్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. కాగా సమంత రీసెంట్ గా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. మయోసైటిస్ కోసం చికిత్స తీసుకుంటున్న సమయంలో ప్రతిరోజు అతను తన దగ్గరకు వచ్చిన ఎంతో ధైర్యం చెప్పేవాడని, కొంత సమయం నాతో గడిపి జోక్స్ వేస్తూ తనను నవ్వించేవాడని, చిన్మయి కూడా తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను అని సామ్ చెప్పుకొచ్చింది.



తెగ వైరల్ అవుతున్న అందాల తార



## ఆకట్టుకుంటున్న పరదా ఫస్ట్ లుక్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా'. మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హోంబ్యానర్ వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది.



## ఆ వార్తలు పూర్తిగా అవాస్తవం

రీసెంట్ గా సత్య సినిమా చూసినప్పుడు కన్నీళ్లొచ్చాయని, తాను ప్రేక్షకుల నమ్మకాన్ని కోల్పోయానని.. ఇక నుంచి తన స్థాయి ప్రమాణాలతో సినిమాలు చేస్తానని ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ప్రతిజ్ఞ చేశాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో 'సిండికేట్' పేరుతో రామ్‌గోపాల్‌వర్మ కొత్త చిత్రాన్ని కూడా ప్రకటిం చేసి అందరినీ షాక్‌కు గురి చేశాడు. అయితే అమితాబ్ బచ్చన్, వెంకటేశ్, ఫహద్ ఫాసిల్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ విషయంలో వివాదాస్పద ఫిల్మ్ క్రిటిక్ కమల్ ఆర్ ఖాన్ స్టేట్‌మెంట్‌పై స్పష్టత ఇచ్చాడు వర్మ. అవును.. నిజమే నేను సిండికేట్‌పై వర్క్ చేస్తున్నా. కానీ ప్రొడక్షన్ హౌస్, నటీనటులకు సంబంధించి వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం..అని ట్వీట్ చేశాడు. 'అత్యంత భయంకరమైన జంతువు ఒక్క మనిషి మాత్రమే' అనే పాయింట్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు ప్రకటించి హాట్ టాపిక్‌గా నిలిచాడు.ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్నట్టు వార్తలు వస్తుండగా.. త్వరలోనే వర్మ కాంపౌండ్ నుంచి స్పష్టత వచ్చే అవకాశాలున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.



## ఎన్టీఆర్ యాక్షన్ షురూ...?

ఎన్టీఆర్ కథానాయకుడిగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్స్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరిలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్తుందని తెలిసింది. ఎన్టీఆర్‌ను అత్యంత శక్తివంతంగా ఆవిష్కరిస్తూ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు ప్రశాంత్‌నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది.

## పవన్‌తో ఆ ఇద్దరు డ్యాన్స్..



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. ఇప్పటికే మాట వినాలి బీటీఎస్ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తుంది. తాజాగా మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సాంగ్‌లో పవన్ కల్యాణ్‌తో పూజిత పొన్నాడ, అనసూయ భరద్వాజ్ డ్యాన్స్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని అనసూయ ఓ టీవీ రియాలిటీ షోలో చెప్పేసింది. అంతేకాదు ఇప్పటికే పవన్ కల్యాణ్‌కు అదిరిపోయే పాటలు కంపోజ్ చేసిన గణేశ్ మాస్టర్ మరోసారి ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేయబోతున్నాడట. ఎంఎం కీరవాణి మ్యూజిక్ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని సమాచారం. మొత్తానికి జ్యోతికృష్ణ ల్యాండ్ మార్క్‌గా నిలిచిపోయేలా ప్లాన్ చేశాడని అర్థమవుతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.





## బాయ్స్ తరువాత మళ్లీ..

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన బాయ్స్ సినిమాతో యాక్టర్‌గా తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్. సిద్ధార్థ్, జెనీలియా కాంబోలో వచ్చిన ఈ చిత్రంలో మ్యూజిక్ బ్యాండ్ టీంలో ఒకడిగా నటించాడు థమన్. అయితే ఆ తర్వాత కంపోజర్‌గా మాత్రమే సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు. ప్రస్తుతం ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ కంపోజర్లలో ఒకడిగా నిలిచానడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ స్టార్ కంపోజర్ మళ్లీ నటుడిగా మారబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం అధర్వ వన్ ఆఫ్ ది కీ రోల్‌లో నటిస్తోన్న ఓ తమిళ చిత్రంలో ఎస్ థమన్ లీడ్ యాక్టర్‌గా కనిపించబోతున్నాడట. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్‌లో కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఇదే నిజమైతే థమన్ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది అంతటా ఆసక్తికరంగా మారింది.

# జాతర విజయవంతానికి కృషి చేయాలి

## కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, కేస్లాపూర్ నాగోబా జాతర సందర్శన



**ఇంద్రవెల్లి, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

నాగోబా జాతర విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం మెస్రం వంశీయులను కోరారు. గురువారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరను వారు సందర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, మె స్రం వంశీయులు బస చేసిన గోవాడ్, భక్తులకు కల్పించిన వసతులు పరిశీలించారు. వంశ పెద్దలతో మాట్లాడి నాగోబా చరిత్ర, సంప్రదాయాల గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మెస్రం వంశీయులు తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని సూచించారు. శుక్రవారం నిర్వహించనున్న దర్బార్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. వినియోగించుకోవాలని కోరారు. ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్, మెస్రం వంశ పెద్దలు మనోహర్, కోసేరావ్, దాదారావ్, తిరుపతి తదితరులున్నారు.



## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**జన్నారం, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

జన్నారం గ్రామానికి చెందిన ఫక్రొద్దీన్ కూతురు వివాహం ఈ నెల 31 ఉంది. నిరు పేద కుటుంబానికి చెందిన ఫక్రొద్దీన్‌కు 1986-87 జన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.34,000నగదును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గాజుల లింగన్న గౌడ్, అల్లం నరేష్, కొండాపురం శ్రీనివాస్, రహీము ల్లా, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్



**చెన్నూరు, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సాలిగంటి లచ్చయ్య (52) గుండెపోటుతో మృతి చెందినట్లు సీఐ రవీందర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం విధులు ముగించుకున్న లచ్చయ్య తమకు కేటాయించిన క్వార్టర్‌కు వెళ్లి నిద్రిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చింది. అపస్మారకస్థితిలో పడి ఉండగా గమనించిన సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని స్వగ్రామం దండేపల్లి మండలంలోని మామిడిపల్లికి మృతదేహాన్ని తరలించినట్లు సీఐ తెలిపారు.

## యువకుడు ఆత్మహత్య

**లక్సెట్టిపేట, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి కాంప్లెక్స్లో నివాసముంటున్న వరప్రసాద్ (23) ఇంటర్ వరకు చదివి ప్రైవేటు డ్రైవర్ పనిచేస్తున్నాడు. గతేడాది అనారోగ్యంతో అతని తండ్రి మృతి చెందగా మనస్తాపానికి గురై మద్యానికి బానిసయ్యాడు. ఇంట్లో డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతో గురువారం ఉదయం ఇంట్లో ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని సోదరి భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పని చేయడం లేదని తల్లి మందలించిందని..
## యువకుడు బలవన్మరణం

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

వాహనాలకు ఉపయోగించే కూలెంట్ తాగి యువకుడు బలవన్మరణం చెందినట్లు ఏఎస్సై వెంకన్న గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాలేజ్రోడ్లో నివాసం ఉంటున్న తరుణ్ కుమార్ (21) స్థానిక మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా పనికి వెళ్లకుండా జులాయిగా తిరుగుతుండడంతో తల్లి సూరమ్మ మందలించింది. దీంతో మనస్తాపానికి గురై ఈ నెల 29న ఇంట్లో ఎవరూ లేని సమయంలో వాహనాలకు ఉపయోగించే కూలెంట్ తాగాడు. గమనించిన స్థానికులు ముందుగా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కొరకు వరంగల్లోని ఎంజీఎంకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై వెంకన్న గౌడ్ తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా విద్యార్థులు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారి భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రత, పీరియడ్స్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా ఫెసిలియేటర్ ఎన్టీవో భాను, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది శారద, రాణి, సాగర్, రాజేశ్వరి, మమత పాల్గొన్నారు.

## 'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి




**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ఎస్సీ బాలికల కళాశాలల వసతిగృహంలో 'పది' విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. సబ్జెక్టు టీచర్స్ పరీక్ష విధానం, ప్రశ్నలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈవో యాదయ్య, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, ఎస్సీ వసతి గృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## నిర్మల్ జిల్లా డీఈవో రామారావు

**సోన్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఈవో రామారావు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని సిద్దులకుంట సెకండరీ పాఠశాలను గురువారం తనిఖీ చేశా రు. ఈసందర్భంగా పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించారు. పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల ఎస్ఏ-1 రికార్డులు, స్లిప్ టెస్ట్ మార్కుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు దత్తత తీసుకున్న విద్యార్థులు ప్రణాళిక పాటించేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం, సరుకుల గదిని పరిశీలించారు. పుడ్సేఫ్టీ కమిటీతో మధ్యాహ్న భోజనం నాణ్యత పరీక్షించాలని సూచించారు. అంతకుముందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు హరీశ్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణగౌడ్, సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'చర్యలు తీసుకోవాలి'

**ఆదిలాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల మిషన్ భగీరథ ఏఈఈ సాయిచరణ్ ఆత్మహత్యకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే శివకుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాల యం ఎదుట గురువారం తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఫ్లకా ర్డులు ప్రదర్శిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నినదించారు. ఉన్న తాధికారులు స్పందించి వెంటనే సాయిచరణ్ ఆత్మహత్యపై విచారణ కమిటీ వేసి నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. సాయిచరణ్ కుటుంబానికి జరిగేదాకా న్యాయం అండగా ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

**సోన్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని పాకట్ల గ్రామానికి చెందిన దంపతులు మరిపెద్ది సాయన్న (56), మరిపెద్ది పోసాని (50) గురువారం ద్విచక్ర వాహనంపై నిజామాబాద్ జిల్లాలోని దూదిగాం గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్తుండగా సోన్ బైబిపద్ద 44వ జాతీయ రహదారిపై నిర్మల్ నుంచి ఆర్మూర్ వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే పోసాని మృతి చెందింది. సాయన్నను అంబులెన్స్లో నిజామాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కుమారుడు సురేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై హైమద్ హుస్సేన్ తెలిపారు.

## ఉపాధి కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్, జనవరి 28 (ప్రభాత సమాచారం)**

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో గల స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో వివిధ కోర్సుల శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం 11వ బ్యాచ్ పూర్తికానుందని, 12వ బ్యాచ్ లో వివిధ కోర్సులకు సంబంధించి ఆసక్తి గల అభ్యర్థులు ట్రైనింగ్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# 'విలీన సభను విజయవంతం చేయాలి'

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ఫిబ్రవరి 5న సూర్యాపేటలో నిర్వహించనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీల విలీన సభను విజయవంతం చేయాలని సమాఖ్య రాష్ట్ర కోశాధికారి మంతెన మల్లన్న, జిల్లా కార్యదర్శి ముస్కు జ్యోతి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్లో ఇందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి, భుక్తి, దేశ విముక్తికోసం దోపిడీ వ్యవస్థపై వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరా టం నుంచి సమాఖ్య ఆవిర్భవించిందని, ప్రజలను చైతన్యవంతులను చేసే క్రమంలో ఎంతోమంది అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఫిబ్రవరి 5న నిర్వహించే తెలంగాణ అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య రెండు రాష్ట్ర కమిటీల విలీన సభకు కవులు, కళాకారులు, రచయితలు అ ధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు దారిశెట్టి అరుణ, కిష్టన్న, రాజశేఖర్, రాజన్న పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీతక్క

- బాసర సరస్వతీ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- బాసర ఆలయం అభివృద్ధికి కావల్సిన నిధుల విషయమై ముఖ్యమంత్రికి వివరిస్తా..
- వసంత పంచమికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ఆలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
- బాసర సరస్వతీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క










**ముథోల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని గురువారం రాష్ట్ర మంత్రి సీతక్క దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న వసంత పంచమి ఉత్సవాల సందర్భంగా జిల్లా, ఆలయ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాసర ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది వసంత పంచమి నాటికి పూర్తి శాశ్వత క్యూలైన్లతో ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. రానున్న వసంత పంచమి ఉత్సవాలకు సంబంధించిన ప్రచారానికి మీడియా ప్రత్యేక చొరవ చూపిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆనంతరం మంత్రి సీతక్కకు ఆలయ అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని ఆలయ చైర్మన్ శరత్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, స్థానచార్యులు ప్రవీణ్ పాటక్ అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

**గ్రూపులు వీడి ఐక్యంగా పని చేయాలి..**

అమ్మవారి దర్శనం అనంతరం మంత్రి సీతక్క ఆర్యవైశ్య సత్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రూపులు వీడి నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. స్థానిక, ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ పదవులను భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కష్టపడి చేసే ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందన్నారు.

# ఆదివాసీల ఆత్మబంధువు హైమన్ డార్ఫ్ దంపతులు

**జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క కనకరాజు కుటుంబానికి పరామర్శ**



**ఆసిఫాబాద్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

అడవి బిడ్డల జీవన స్థితిగతులు మార్చి, వారి అభివృద్ధికి కృషి చేసిన హైమన్ డార్ఫ్ దంపతులు ఆదివాసీల గుండెల్లో శాశ్వతంగా నిలిచారని జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. గురువారం జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామాన్ని ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ నాయకురాలు సుగుణలతో కలిసి పర్యటించారు. హైమన్ డార్ఫ్ దంపతుల విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మబంధువు హైమన్ డార్ఫ్ దంపతులు ఆదివాసీ తెగలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. వారి కృషి ఫలితంగా ఆదివాసీలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని గుర్తు చేశారు. హైమన్ డార్ఫ్ దంపతుల స్ఫూర్తితో ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడీ నృత్యాకారుడు కనకరాజు కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. గుస్సాడీ నృత్య ప్రదర్శనలతో ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను దేశానికి చాటిన మహానీయుడు కనకరాజు అని మంత్రి సీతక్క కొనియాడారు. నేటి యువత కనకరాజును ఆదర్శగా తీసుకుని, ఆదివాసీ సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతూ ఆయన నేర్పిన గుస్సాడీ విద్యాను సజీవంగా ఉండే విధంగా కృషి చేయాలని యువకు సూచించారు.

# రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో స్పష్టత ఇవ్వాలి

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందజేయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో ఇల్లు లేని పేదలు 1లక్ష 90వేల దరఖాస్తులు వస్తే నియోజక వర్గం నుంచి సుమారు 70 వెలకు పైగా దరఖాస్తులు వస్తే కేవలం 3500 ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. అర్హులను ఎలా గుర్తిస్తారు, దానికి సంబంధించిన పూర్తి ప్రణాలికను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, రేషన్ కార్డుల జారీపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని మున్సిపల్‌లో తీర్మానం చేయించామని, త్వరలో ముఖ్యమంత్రిని కలిసి పూర్తి నివేదిక సమర్పించి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుగ్గగూడెం శివారులో పులి సంచారం

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

ధర్మారావుపేట అటవీ సెక్షన్ పరిధిలోని బుగ్గగూడెం అటవీ శివారు ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు ప్రకటించారు. గురువారం బుగ్గగూడెం అటవీ బీట్ పరిధిలోని కర్నలఘట్టం ప్రాజెక్టు సమీపంలో పెద్దపులి అడుగులను గుర్తించినట్లు డిప్యూటీ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చోపిడి అబ్బాపూర్ అటవీ ప్రాంతం నుంచి బుగ్గగూడెం శివారులోకి వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేశారు. పులి సంచరిస్తుండడంతో రైతులు, కూలీలు, పశువుల కాపర్లు అడవి వైపు వెళ్లవద్దని సూచించారు. అలాగే పెద్దపులికి కనిపిస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వలని, ఎలాంటి హానీ తలపెట్ట వద్దని, అలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బుగ్గ అటవీ ప్రాంతానికి మధ్య ఉన్న బుగ్గ దేవాలయానికి వచ్చే భక్తులు ఆందోళన చెందుతున్నారు.



# కార్యాలయాల పేర్లు మార్పు

**మంచిర్యాల, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడగా, అందులో విలీనమైన గ్రామాల బోర్డులను అధికారులు మారుస్తున్నారు. గురువారం ముల్కల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం బోర్డును నగరపాలక సంస్థ, మంచిర్యాలగా మార్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేనేజర్ కే.విజయకుమార్, ఏఈ టెక్నికల్ ఆఫీసర్ అఫ్రీన్ తబస్సుం, ముల్కల్ల సెక్రెటరీ శ్రీనివాస్, కారోబార్ సత్యనారాయణ, వార్డు ప్రత్యేకాదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

**నిర్మల్, జనవరి 30 (ప్రభాత సమాచారం)**

పునరావాస గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కడెం మండలంలోని కొత్త మద్దిపడగ పునరావాస గ్రామాలు మైసంపేట్, రాంపూర్ ప్రజలకు కల్పిస్తున్న వసతులపై గ్రామస్తులు, అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పునరావాసం పొందిన ప్రజలకు కేటాయించిన వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా మార్చాలని ఆదేశించారు. పనులకు సంబందించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామస్తులకు కల్పిస్తున్న అన్ని మౌలిక వసతులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. గ్రామస్థుల పంట భూములకు సంబంధించి రెవెన్యూ పట్టాల కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్, అటవీ శాఖ అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

